


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



మంగళవారం 12 ఆగస్టు 2025 6 పేజీలు


# కేసీఆర్ కుటుంబం త్వరలో జైలుకే...

- గత ప్రభుత్వంలో ప్రతి పథకంలో అవినీతి....
- బండి సంజయ్, అరవింద్,ఈటెల 42 శాతం బీసీ రిజర్వేషన్ కు మీరు వ్యతిరేకమ అనుకూలమా....
- ప్రాథమిక సహకార నూతన భవనాన్ని ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గత ప్రభుత్వంలో కేసీఆర్ చేపట్టిన పథకాలు అన్నింటిలో అవినీతి ఉందని, కేసీఆర్ కుటుంబం మొత్తం త్వరలో జైలుకు వెళుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక సహకార సంఘ భవనాన్ని సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి(మిగతా 2లో)



## నులి పురుగుల నివారణ మాత్రలు

# అందరికి పంపిణీ చేయాలి

- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి
- మోపాల్ మండల్ బోర్గం (పి) ఉన్నత పాఠశాలలో ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ

**సూర్య మోపాల్**



01 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికీ తప్పని సరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మోపాల్ మండలం లోని బోర్గం (పీ) ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. జిల్లా అధికారులతో కలిసి పాఠశాలకు చెందిన బాలబాలికలకు నులి పురుగల నిర్మూలన కోసం ఆల్బండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు లక్షల మంది 01-19 వయస్సు గల బాలబాలికలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఏ ఒక్కరు కూడ తప్పిపోకుండా (మిగతా 2లో)





## మహిళలందరిలో సామాజిక జీవన విధానంలో

# మార్పులు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సోమవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో సామాజిక చేకూర్పు- నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు విభిన్న ప్రతిభావంతుల (pwd) సంఘాలు కిశోర బాలికల సంఘాలు ఏర్పాటుపైన శిక్షణ కార్యక్రమము కళాభవన్ కామారెడ్డి నందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అశిష్ సంఘ్వాన్ రావడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో హాజరైనటువంటి 22 మండలాల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు గ్రామ సంఘాల క్లస్టర్ కోఆర్డినేటర్లను మండల సమాఖ్య ప్రతినిధులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మిగిలిపోయిన సంఘాలలో చేరినటువంటి నాలుగు రకాలు మొదటిగా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు సంఘాల్లో చేరకుండా మిగిలిపోయిన పేద మహిళలను అందరిని సంఘాలలో చేర్పించాలని చెప్పడం జరిగింది అలాగే 60 సంవత్సరాలు నిండిన వృద్ధ మహిళలను వృద్ధుల సంఘాలు ఏర్పాటు(మిగతా 2లో)


## చెరువును తలపిస్తున్న

# పాఠశాల..

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంలో గల ఉర్దూ మీడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం తెల్లవారుజామున కురిసిన చిన్నపాటి వర్షానికే వర్షపు నీరు చేరడంతో చెరువును తలపిస్తుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలకు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మధ్యాహ్నం భోజన వంటవారికి సైతం అవస్థలు తప్పడం లేదు. ప్రభుత్వం ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రచారం నిర్వహిస్తున్న ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని మండల కేంద్రంలో గల పలువురు మండిపడుతున్నారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు ఆగకుండా బయటకు వెళ్లే మార్గం అన్వేషించాలని పలుమార్లు (మిగతా 2లో)






# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సోమవారం సుభాష్ నగర్‌లో గల క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిని చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 121 మందికి 35,62,000 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే, వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నాట్లు తెలిపారు.ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (మిగతా 2లో)

# కేసీఆర్ కుటుంబం త్వరలో జైలుకే...

**(మొదటి పేజి తరువాయి)**

ప్రారంభించారు. అనం తరం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం కేసీఆర్ ఆయంలో అప్పుల పాలు చేసిందని, వారు ప్రవేశ పెట్టిన ప్రతి పథకంలో అవినీతి జరిగిందని, ప్రతి పథకంలో ఎంక్వ యిరీ జరుగుతుందని అన్నారు, త్వరలో కేసీఆర్ కుటుంబం జైలుకు వెళు తుందని, టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని, అందులో ఉన్న నాయకులు బిజెపి కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు, ఎమ్మెల్సీ కవిత బీసీ నినాదం ఎత్తుకొని రోడ్ల పైన ధర్నాలు చేస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని అన్నారు. కేటీఆర్, హరీష్ రావు, కవిత, కెసిఆర్ కలిసి రాష్ట్రాన్ని దోచుకున్నారని తెలిపారు. బిజెపి పాలిస్తున్న 15 రాష్ట్రాలలో సన్నబియ్యం పథకం లేదని, మరి బిజెపి పాలిస్తున్న రాష్ట్రాల్లో సమ బియ్యం పథకం ఎందుకు పెట్టలేదని అన్నారు. బీజేపీ ఎంపీలు బండి సంజయ్ అరవింద్ ఈటెల 42 శాతం బీసీ రిజర్వేషన్కు అనుకూలమా, వ్యతిరేకమ బీసీ కు చెప్పాలని నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. బీసీ లో ఉండి బీసీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. బిజెపి వాళ్లు గ్రామాల్లోకి వస్తే బీసీ రిజర్వేషన్కు అనుకూలమా వ్యతిరేకమని నిలదీయండి అని అన్నారు. ఒక్క పేదవాడికి కూడా ఒక ఎకరం భూమి గానీ, ఇల్లు కూడా గాని, ఇవ్వలేదని అన్నారు. ప్రజలను మభ్యపెడుతూ వారి పబ్బం కడుక్కున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు తెలియజేయాలని ప్రతి ఒక్క కార్యకర్తపై బాధ్యత ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 19 నెలల్లోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత 200 యూనిట్ల విద్యుత్, సన్న బియ్యం, రైతు భరోసా, బోనస్,ఉచిత బస్సు ప్రయాణం, 500 కే వంట గ్యాస్, 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీకి అద్దె బస్సులు, సోలార్ ప్లాంట్ వంటి పథకాలు మహిళ కోసం ఏర్పాటు చేసిందని అన్నారు. నల్లవెల్లి గ్రామంలో ఇప్పటివరకు సిసి రోడ్లు, బ్రిడ్జ్ సాంక్షన్, చెక్ డ్యాములు, ఇందిరమ్మ ఇండ్లు, ఇచ్చామని అన్నారు. ఇంకా ఇందిరమ్మ ఇండ్లు కావాలంటే ఇంకో 50 వరకు కేటాయిస్తానని అన్నారు. నల్లవెల్లి గ్రామంలో మూడు సంవత్సరాల ఒక్కరు కూడా ఇల్లు ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇస్తామని అన్నారు. స్థలం లేని వారికి 75 గజాల స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇస్తామని అన్నారు. నల్లవెల్లి గ్రామస్తులు నాపైన ఎంతో అభిమానంగా ఉన్నందుకు చాలా సంతోషమని అన్నారు. నల్లవెల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా సంఘాలలో ఉన్న మహిళలు అకస్మాత్తుగా మరణిస్తే రెండు లక్షల బీమా ఇచ్చామని అన్నారు . అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవాసి ప్రజావాణి ఏర్పాటు చేసిందని మన తెలంగాణ నుంచి గల్ఫ్ వెళ్లిన వారికి ప్రవాసి ప్రజావాణి ఏర్పాటుచేసి గల్ఫ్ లో కష్టాలు ఉన్నవారికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సహాయం అందిస్తుందని అన్నారు, గల్ఫ్ లో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షలు ఇచ్చి ఆదుకుంటుందని అన్నారు. ప్రజల పక్షాన పక్షాన పేదల పక్షాన ఉండేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నల్లవెల్లి గ్రామానికి సబ్ స్టేషన్, ఎస్బిఐ బ్యాంకు, ఏర్పాటు చేస్తామని అన్నారు. మహిళా సంఘాలకు 10 లక్షలతో భవనం కట్టిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. నల్లవెల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మీ అభిమానం నాపై ఇలాగే ఉండాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే భూపతిరెడ్డి నూతనంగా నిర్మించిన ప్రారంభించారు. నల్లవెల్లిలోని ఎల్లమ్మ మందిరానికి శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే తాండాలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం, సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ డి సి సి బ్యాంక్ చైర్మన్ రమేష్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, నల్లవెల్లి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డిప్పల్లి బ్లాక్ కాంగ్రెస్ కొనసాని శ్రీనివాస్, డిచ్పల్లి సొసైటీ అధ్యక్షులు రామచంద్ర గౌడ్, నల్లవెల్లి సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### - జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య పెద్ద కొడపగల్**



విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు సోమవారం పెద్ద కోడప్ గల్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆవరణలో మొక్కలను నాటి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. గురుకులంలో సమస్యలను మౌలిక సదుపాయాల గురించి ప్రిన్సిపల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను నాణ్యమైన భోజనాన్ని అందించాలని విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం భావిస్తుంది. కావున దీనిలో భాగంగా విద్యార్థులపై ఖర్చుపెట్టే ప్రతి పైసా బంగారు తెలంగాణకు పెట్టుబడి లాంటిదని సీఎం అన్న మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా విద్యకు రాష్ట్ర బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. గురుకుల విద్యార్థులకు మెస్ చార్జీలను 40 శాతం కాస్మెటిక్ చార్జీలు 200 శాతం పెంచడం జరిగిందని తెలిపారు విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించాలననే లక్ష్యంతో డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో 11వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు గతంలో చాలీచాలని బడ్జెట్ తో సరైన భోజనం అందించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మండల నాయకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాజాన్ చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలోని బాజన్ చెరువులో సోమవారం రోజు గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్టు స్థానిక ఎస్సై రాజశేఖర్ తెలిపారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు సుమారు 50 సంవత్సరాల వయసు ఉండి, బట్టతలతో పసుపు చొక్కా ధరించి, నలుపు రంగు ప్యాంటుతో, మెడలో నల్లటి దారం తో ఉన్నాడని ఆచూకీ తెలిసినట్లయితే బీర్కూరు పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు. బాధితుడు ప్రమాదవశాత్తు చెరువులో దిగాడ లేదా ఎవరైనా హత్య చేసి పడేశారా అనుమానంతో విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ రాక

### - జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ఈనెల 12వ తేదీ మంగళవారం రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ మరియు కమిషనర్లు కలెక్టరేట్ లో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ జి చంద్రశేఖర్ రెడ్డి, స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్లు శ్రీనివాసరావు మోహిసిన పర్వీన్, దేశాల భూపాల్, అయోధ్య రెడ్డి, వైష్ణవి మెర్ల లు ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ చేరుకొని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో సమావేశమవుతారని, ఆర్టిఐ కేసుల గురించి ప్రొజెక్టర్ ద్వారా వివరిస్తారని తెలిపారు. తర్వాత ఆర్టిఐ కంప్లైంట్స్ పై సంబంధిత పిఐఓలతో హియరింగ్ నిర్వహిస్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఈవ్ టీజింగ్ పాల్పడితే కఠిన చర్యలు

**సూర్య బాల్కొండ**



ఆకతాయిలు అమ్మాయిల వెంటపడి ఈవ్ టీజింగ్ చేస్తే కఠిన చర్యలు చేపడతామనీ బాల్కొండ ఎస్ఐ శైలెందర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవ్ టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలనీ, ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే,సబ్ డివిజన్ షీ టీం కానిస్టేబుళు ,,,విగ్నేష్, సుమతి,మమత,రోహిణి మహిళ సిబ్బంది కి సమాచారం ఇవ్వాలని అన్నారు.సోమవారం బాల్కొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో క్రైమ్ గురించి విద్యార్థిని లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినిలు,ఉద్యోగినిలు,మహిళలు ఈవ్ టీజింగ్,వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థిని ల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈవ్ టీజింగ్కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు.షీ టీం నెంబర్ 8712659795 కు, లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.క్యూ ఆర్ కోడ్ ద్వారా షీ టీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ మాత్రలు అందరికి పంపిణీ చేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

అందరికి ఆల్బండజోల్ మాత్రలు వేసేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సుశించారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడి లలో పిల్లలకు ఈ మాత్రలు వేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని విద్య వైద్య ఆరోగ్య శాఖల అధికారులను ఆదేశించారు. ఒక వేళ ఏదైనా కారణాల వల్ల ఎవరైనా తప్పిపోతే, ఈ నెల 18న మలి విడతగా చేపట్టే కార్యక్రమంలో తప్పని సరిగా వారికి ఆల్బండజోల్ మాత్ర వేసేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్యా శాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ సూసించారు. నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మంద బుద్ధి, రక్త హీనత, చదువుపై ఏకగ్రత కోల్పోవడం వంటి రుగ్మా తలను లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతి యేటా ఫిబ్రవరి, ఆగస్టు మసాలాలో రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రాలను పంపిణీ చేయిస్తుందని తెలిపారు. మాత్ర వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, ఆందోళనకు గురి కావా ల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని ఆహార పదార్తలుతినే ముందు చేతులు శుభ్రంగా కడుగుకో వాలని చేప్పారు. 1009 మంది విద్యార్థి, విద్యార్థులు కొనసాగుతున్న విద్యార్థులు బోర్గం (పీ) ప్రభుత్వం ఉన్నత పాఠశాల నిర్వహణ గురించి ప్రజల్లో ఎంతో సదభిప్రాయం ఉందని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్చేందుకు ఆసక్తి చూపుతున్నారని కలెక్టర్ అన్నారు దీనిని దృష్టిలో పెట్టుకొని పాఠశాలకు అవసరమైన వసతులు, మౌలిక సదుపాయాలు కల్పన కోసం జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ఇంకనూ పెద్ద మొత్తంలో సదుపాయాలు కావల్సి ఉన్న పక్షంలోనూ రాష్ట్ర స్థాయిలోని ఉన్నధికారులను సంప్రదించి సౌకర్యాల మెరుగుదలకు చొరవ చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి, పాఠశాల ప్రాధనోపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**(మొదటి పేజి తరువాయి)**

నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్కి పంపించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి మంగళం పాడిందని అన్నారు మహిళకు 2500,తులం బంగారం, ఎలక్ట్రికల్ స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ల

## మహిళలందరి లో సామాజిక జీవన విధానంలో మార్పులు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

చేయాలని సూచించడం జరిగింది మరియు 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు వయసు ఉన్న కిశోర బాలికలకు కిషోర్ బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని చూపించడం జరిగింది అలాగే విభిన్న ప్రతిభవంతుల (pwd) సంఘాలు తయారు చేయాలని సూచించడం జరిగింది కొత్తగా సంఘాలలో చేరడం ద్వారా పొందేటువంటి లబ్ధిని మరియు లాభాలను వారికి తెలియజేసి సంఘాలుగా తయారు చేయాలని దీని ద్వారా వారి ఆర్థిక మరియు సామాజిక జీవన విధానంలో మార్పులు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని అందరి APM లకు సీసీలకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (LB) చందర్ నాయక్, గ్రామీణ పేదరిక నిర్మూలన డిఆర్డిఓ సురేందర్, అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, డీపీఎం IB&BL శ్రీనివాస్, Non Farm DPM సాయిలు, Farm DPM సురేష్, social security DPM% శోభ, Finance DPM రాజయ్య మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న పాఠశాల..

**(మొదటి పేజి తరువాయి)**

అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షపు నీరు నిలువకుండా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల తో పాటు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ మాత్రలు వేసుకోవాలి నులిపురుగుల దినోత్సవం సందర్భంగా

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నులిపురుగుల నివారణకు 1 నుండి 19 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు.సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవం 2025 సంవత్సరంకు కామారెడ్డి జిల్లాలో అన్ని పాఠశాలల లో మరియు అంగన్వాడీ పాఠశాల లలో, ఇంటర్మీడియట్ కళాశాలలో ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) లను వేశారు, ఇట్టిన నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి మండలం దేవునిపల్లిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలందరూ నులి పురుగుల నివారణ మాత్రలు వేసుకుని నులిపురుగుల వల్ల సంభవించు రక్తహీనత, ఆకలిలేమి, మానసిక మరియు ఆరోగ్య పరంగా ఎదుగుదల వంటి వ్యాధుల నుండి దూరంగా ఉండి విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఒకటి నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలందరూ ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు, ఈరోజు నులి పురుగుల నివారణ మాత్రలు వేయించుకొని వారు ఈ నెల ఆగస్టు 18 వ తారీఖున వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి చంద్రశేఖర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, రాజు జిల్లా విద్యా శాఖ అధికారి, ప్రభు కిరణ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ,డాక్టర్ విద్యా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి , మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**- వ్యవసాయ అధికారి నదిమొద్దిన్**

**సూర్య ఎల్లారెడ్డి**



రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలని ఎల్లారెడ్డి వ్యవసాయ అధికారి నదిమొద్దిన్ రైతులకు సూచించారు. ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 జూన్ మాసంలో కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఇప్పటివరకు రైతు బీమా కొరకు దరఖాస్తు చేయని రైతులు ఆగస్టు 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అంతేకాకుండా ఇంతకుముందు రైతు బీమా దరఖాస్తు చేసుకున్న రైతులు నామిని మార్పు కొరకు కూడా ఆగస్టు 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రైతు బీమా కు కావలసిన ధ్రువపత్రాలు 1 దర ఖాస్తు ఫారం, 2 రైతు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, 3 రైతు ఆధార్ కార్డు జిరాక్స్, 4 నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లు రైతు బీమా పత్రానికి జతసేసి వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలి అన్నారు. ఆధార్ కార్డులో 18 నుండి 59 సంవత్సరాల వయసున్న రైతులు మాత్రమే రైతు బీమాకు అర్హులని పేర్కొన్నారు.రైతు బీమా కు దరఖాస్తులు చేసుకునే వ్యక్తులు తప్పనిసరిగా వారే వచ్చి నమోదు చేసుకోవాలన్నారు

## రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలోని అయ్యల గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసాన్ని పురస్కరిం చుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు . శ్రావణ మాస చివరి సోమవారం కావడంతో స్వామి వారికి పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులను నిర్మించాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో,తరగతి గదులు లేక విద్యార్థు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, వెంటనే తరగతి గదులను నిర్మించాలని డిమాండ్ చేస్తూ, సోమవారం టీజీవీపి ఆధ్వర్యంలో ఎంఈఓ రాజగంగారెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా టీజీవీపి మండల అధ్యక్షుడు భరత్ రాజ్ మాట్లాడుతూ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తి చేయలేకపోవడంతో విద్యార్థు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పాఠశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల న్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు విజయ్, అభి పాల్గొన్నారు

## శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు

**సూర్య వేల్పూర్**



పచ్చల నడుకుడా గ్రామంలోని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట చేయడానికి ప్రతిష్టాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా 11వ తేదీన అనగా నిన్న ఉదయం 8 గంటలకు విగ్రహాల ఊరేగింపు, మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, వృత్తికి వర్ణము, వాస్తు పర్యజ్ఞం ,కర పూజా, సహిత యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థానములు, అంకురార్పణం, అగ్ని ప్రతిష్ట, వాస్తు క్షేత్రపాలక నవగ్రహ సర్వతోభద్ర స్థాపితం, మహాగణపతి ఆవాహనం, ఇదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు స్థాపితా దేవత హవనము, మూలమంత్ర భావనము, విగ్రహాల జలాభివాసాలు, హారతి మంత్రపుష్పం తీర్థప్రసావితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాలు పురోహితులు కోచగంటి శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అలాగే ఈరోజు కార్యక్రమాలు చేయడానికి గ్రామాభి వృద్ధి కమిటీ సభ్యులు ఏర్పాట్లును ముమ్మరం చేశారు. ఇట్టి కార్యక్రమం పురోహితులు శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గ్రామంలోని మహిళలు మొదటగా స్వామివారి అభిషేకానికి కలశాలను నీళ్లతో తీసుకొని విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్తూ నాదస్వరల సన్నాయి సప్పుల మధ్య ఎంతో ఘనంగా వేడుక నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామ ంలోని ఉమామహేశ్వర ఆలయం లో శ్రావణమాస సోమవారం సంద ర్భంగా గ్రామస్తులు, భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంత రం ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గౌరీగారి రాజిరెడ్డి, కర్నాల మల్లే శం, బుర్రి గోపాల్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దాబా హెూటల్ల నిర్వాహకుల పై కేసు నమోదు ఎస్సై

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూడు దాబా హెూటల్ల నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై శివకుమార్ తెలిపారు. ఆదివారం రాత్రి నిజాంసాగర్ మహమ్మద్ నగర్ మండలాల్లోని మాగి గ్రిల్స్ దాబా, బేడీల మైసమ్మ దాబా, భవాని దాబా హెూటల్లలో తనిఖీలు చేయగా హెూటల్ల లో ఎలాంటి అనుమతి లేకుండా మద్యం తాగడనికి అనుమతించడంతో ధాబా హెూటల్ల నిర్వాహకుల పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.దాబా హెూటల్లలో అనుమతి లేకుండా మద్యం తాగడానికి అనుమతించవద్దని దాబా హెూటల్ల నిర్వాహకులకు ఆయన సూచించారు.

## అంక్సాపూర్ పాఠశాలకు 20 బెంచీల వితరణ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామా ఉన్నత పాఠశాలకు ప్రముఖ పారిశ్రామి కవేత్త విద్యావేత్త అయినటువంటి చిట్టాపూర్ ఏనుగు దయానంద రెడ్డి విద్యార్థులకు అవసరమైనటువంటి 20 డ్యూయల్ డెస్కులను అందరికీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లీశ్వరి తెలిపారు విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచు కొని వితరణ చేసిన ఏనుగు దయానంద రెడ్డికి పాఠశాల తరఫున ఉపాధ్యాయ బృందము అలాగే విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆల్బెండైజల్ మాత్రల పంపిణీ విజయవంతం

**సూర్య- బిక్కనూర్**



పిల్లలలో రక్తహీనతకు కారణమవుతున్న నులు పురుగుల నివారణ కోసం సోమవారం నిర్వహించిన నట్టల నివారణ మాత్రల పంపిణీ మండలంలో విజయవంతమైందని, మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. పిహెచ్సి పరిధిలో మొత్తం 6623 మంది 19 సంవత్సరాల లోపు వారికి ఆల్బెండైజల్ మాత్రాలను పంపిణీ చేసినట్లు, 90 శాతం సోమవారం మాత్రల పంపిణీ పూర్తయినట్లు, మిగిలిన వారికి ఈనెల 18వ తేదీ మాత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆల్బెండైజల్ మాత్రల పంపిణీకి సహకరించిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు, ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడి టీచర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

**సూర్య మోపాల్**

ఆగస్టు 13న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జిల్లాలో చేపట్టే నిరసన కార్యక్రమాలకు రైతులు ప్రజలు తరలి రావాలని సంయుక్త కిషన్ మోర్చా జిల్లా కన్వీనర్ వేల్పూర్ భూమయ్య పిలుపు నిచ్చారు. మోపాల్ మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వనరులలో దోచుకుంటూ వ్యవసాయ రంగాన్ని పిడిస్తున్న విదేశీ బహుళ జాతి సంస్థలు భరతదేశన్ని వీడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు అగ్గ చిన్నయ్య, నర్సయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన దక్షిణ కాశీ

**సూర్య- బిక్కనూర్**



శ్రావణ మాస సోమవారం సందర్భంగా మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయం శివనామస్మరణతో మారుమోగింది. ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరిశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి సామూహిక అర్చనలు, సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి పద్మ శ్రీధర్ అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

## గిరిజనుల తీజ్ పండుగ

**సూర్య మోపాల్**

మోపాల్ మండలం లోని ఎల్లమ్మ కుంట లో తీజ్ పండుగను గిరిజనులు నిర్వహించారు. భక్తి శ్రద్దలతో పూజించిన గోధుమ బుట్టలతో శోభా యాత్రగా వెళ్లి స్థానిక చేరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు దినేష్ కులకర్ణి, మాజీ ఎంపీపీ యాదగిరి, జడ్పిటీసీ మాజీ సభ్యుడు మోహన్ నాయక్, మాజీ సర్పంచ్ రతన్ తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూర్ మండలానికి సర్వేయర్ ల కేటాయింపు

**సూర్య వేల్పూర్**

భూభారతిలోని భూ సమస్యలపై పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి లైసెన్సుడ్ సర్వేయర్ లను ఒక్కో మండలానికి కేటాయించడం జరిగింది. ఇందులో భాగంగా వేల్పూర్ మండలానికి 8 మంది సర్వేయర్ లనుకేటాయించినట్లుగా డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. ఈరోజు సర్వేయర్లు మండలానికి వచ్చి రిపోర్ట్ చేసినట్లుగా ఆయన తెలిపారు.

# ఈసీ ప్రజాస్వామ్యానికి క్షమాపణ చెప్పాలి

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు**

**సూర్య కామారెడ్డి**

దేశంలో ఈసీ ఓట్ల దొంగతనం ప్రజాస్వామ్యానికి అవమానం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి బిజెపి కోసం ఈసీ ఓట్ల దొంగతనం చేసిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలా శ్రీనివాస రావు అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీ చేసిన ఓట్ల దొంగతనం తో ఈరోజు మోదీ ప్రధాని పీఠంపై కూర్చున్నారు. కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏడవ తారీఖున రాహుల్ గాంధీ ప్రెస్ మీట్ పెట్టి ఓట్ల దొంగతనం ఎలా జరిగిందో పటిష్టమైన ఆధారాలతో కళ్ళకు కట్టినట్టుగా చూపించారు. ఈసీ బీజేపీ రెండు ఒకటే అని నిరూపించారు. మోడీ ప్రధాని పీఠంపై దొడ్డి దారిన కూర్చున్నారు



అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎలక్షన్ కమిషన్ కళ్ళు తెరిచి ఓటరు జాబితాను నిష్పక్షపాతంగా వ్యవహరించి తప్పులను సరిదిద్ది ప్రజాస్వామ్యానికి క్షమాపణ చెప్పాలి లేని యెడల ఈసీ పై ప్రజలకు నమ్మకం పోతుందని ఆయన అన్నారు. ఈసీకి ఎవరైనా తమ అనుమానాలను అడిగితే వారిని బెదిరించే ధోరణి మానుకోవాలి బీహార్ ఎన్నికలు బ్యాలెట్ తో నిర్వహించి ఓటరు జాబితాను ప్రక్షాళన చేయాలి దీంతో బిజెపి అసలు రంగు బయట పడుతుంది. ఇప్పటికైనా తప్పు తెలుసు కొని సరిదిద్దుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా దేశ వ్యాప్తంగా గ్రామాల వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టి తమ పోరాటం కోన సాగిస్తాం అయినా ఇలాగే కొనసాగితే ఎన్నికలు బహిష్కరించి రోజులు కూడా వస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, గోనె శ్రీనివాస్ , గుడుగుల, శ్రీనివాస్, పాత శివ కృష్ణమూర్తి, రాజా గౌడ్, ఐరేని సందీప్, పంపరీ లక్ష్మణ్, లక్ష్మీరాజ్యం, మసూద్, రాంకుమార్ గౌడ్, సర్వర్, జమీల్, సిద్దిక్ , సిరాజ్, భాస్కర్, దోమకొండ శ్రీనివాస్, లక్క పతిని గంగాధర్, కిరణ్, కస్తూరి నరహరి తదితరులు పాల్గొన్నారు.

## నేడే విద్యుత్ వినియోగదారుల సమస్యలకు పరిష్కార వేదిక..!

**ట్రాన్స్కో ఏ డి ఈ ప్రసాద్ రెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**



నేడే ఎల్లారెడ్డి సబ్ డివిజన్ విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు పరిష్కార వేదికను మంగళవారం వి కె వి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేస్తున్నామని ఏ డీ ఈ ప్రసాద్ రెడ్డి, విద్యుత్ ఏఈ వెంకటస్వామి లు సోమావారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకే పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తున్నామని ఏ డి ఈ ప్రసాద్ రెడ్డి, ఏఈ వెంకట స్వామి లు తెలిపారు. మంగళవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంటల వరకు పట్టణంలోని వికేవి ఫంక్షన్ హాల్ లో ఈ వేదిక నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కరెంట్ బిల్లులకు సంబంధించిన సమస్యలు ,లో వోల్టేజ్ సమస్యలు, మీటర్ రీడింగ్, కొత్త కనెక్షన్లకు సంబంధించిన సమస్యలు ను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి, నాగిరెడ్డి పెట్ మండలాల పరిధి లోని గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు కొరకు సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ అధికారులు ఉంటారని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య మాక్లూర్**



చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని బోర్గం (కే)గ్రామానికి చెందిన సంగేవర్ ప్రకాష్ (44) ఆదివారం రాత్రి సమయంలో మూత్రవిసర్జనకు ఇంట్లో నుంచి లేచి బయటకు వెళ్లి తిరిగి ఇంట్లోకి వస్తుండగా ప్రమాదవశాత్తు తన ఇంటి ముందు గల డ్రైనేజీ లో కాలు జారి పడిపోగా తన భార్య ఇంట్లో నుండి వచ్చి లేపగా చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మరణించడం జరిగింది. మృతుని భార్య సంగేవర్ లక్ష్మీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## గుండెపోటుతో అటెండర్ మృతి

**సూర్య ,నాగిరెడ్డిపేట్,**



నాగిరెడ్డిపేట్ తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న రాపర్తి సంగయ్య సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందినట్లు తహసిల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఆయన ఆదివారం తన స్వగ్రామమైన లింగం పేట్ మండలంలోని ఒంటరిపల్లి గ్రామానికి వెళ్ళినట్టు తెలిపారు. ఆదివారం రాత్రి సంగయ్య కు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. చికిత్స పొందుతు ఆయన సోమవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య రాపర్తి రాజమణి, ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నట్టు ఆయన తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ ల రీ వెరిఫికేషన్ కు కలెక్టర్ ఆదేశం

**- ఫలించిన అర్హుల ఆందోళన**

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన 50 డబుల్ బెడ్ రూమ్ లను గత నెల ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు లక్కీ డ్రా ద్వారా కేటాయించడంతో ఆగ్రహించిన నిజమైన అర్హులు గత నెల నుండి వివిధ రకాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి వినతి పత్రం అందించగా వెంటనే ఎమ్మెల్యే ఎమ్మార్వో కు రీ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించిన అర్హులకు ఆశించిన ఫలితం దక్కకపోవడంతో, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు డబుల్ బెడ్ రూములు అందని బాధితులు ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై అర్హులకు కాకుండా కొందరు తమ అనుచరులకు డబుల్ బెడ్ రూం లు కేటాయించారని నిజమైన అర్హులను లీస్టు నుండి తొలగించారని, కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు డబుల్ బెడ్ రూం లు కేటాయించారని వినతిపత్రం లో పేర్కొన్నారు. స్పందించిన కలెక్టర్ హౌసింగ్ జిల్లా అధికారిని వెంటనే రీ ఎంక్వయిరీ చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఏ విధంగా జరిగిందో వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికైనా తమకు న్యాయం జరుగుతుందని అనర్హులను తొలగించి అర్హులకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయిస్తారని బాధితులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు బాధితులు రహిమ,హైమధి బేగం, పుష్ప, లక్ష్మి,మంజుల, భాష,లక్ష్మి నజియా,తదితరులు పాల్గొన్నారు

## తుది గడువు రెండు రోజులే

**- నూతన పట్టాదారులకు అవకాశం**

**సూర్య- నవీపేట్**



జూన్ 5లోపు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకం అమలు కోసం ఈ నెల 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ సోమవారం సూచించారు. మండల కేంద్రంలో గల రైతు వేదికలో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 1966 ఆగస్టు 14 నుంచి 2007 ఆగస్టు 14 మధ్యలో జన్మించిన, ఈ సంవత్సరం జూన్ 5 నాటికి పాస్ పుస్తకం పొందిన వారు మాత్రమే అర్హులని వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపినారు. దరఖాస్తు చేసుకోవడానికి రైతు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డుతో కూడిన దరఖాస్తు ఫారాన్ని సంబంధిత గ్రామాల ఏ ఈ ఓ లకు సమర్పించాలి కోరినారు. జూన్ 5 నాటికి 1038 నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ అయ్యాయని, ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 185 దరఖాస్తులు స్వీకరించామని, అర్హత కలిగిన రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలి పారు. రైతు బీమా ఎల్ఐసి ఐడి కలిగిన రైతులు తమ వివరాలలో ఏమైనా సవరణ చేసుకోవాలనుకుంటే ఈనెల 12 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

## ఆలయంలో క్యూ లైన్ కోసం స్టీల్ రీలింగ్ వితరణ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో స్వామివారి దర్శనానికి క్యూ లైన్ లో వెళ్లే మహిళల కోసం మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు పుండరీకం సుశీల దంపతులు, వారి కుమారుడు దంత వైద్యుడు శ్రావణ్ కుమార్ కుటుంబ సభ్యులు సోమవారం స్టీల్ రీలింగ్ వేయించారు. ఈ సందర్భంగా వైద్యుడు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం స్టీల్ రీలింగ్ వేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి పద్మ శ్రీధర్ దాతలకు స్వామివారి మెమెంటో తో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజు పంతులు ఉన్నారు

## 22 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్

**సూర్య ఇందూర్**



నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్య లను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, తెలియజేశారు. ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## నులిపురుగులనివారణతో ఆరోగ్యం

**సూర్య బాన్సువాడ రూరల్**



నులిపురుగులను నివారి స్తేనే చిన్నారుల ఆరోగ్య ం మెరుగ్గా ఉంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఇమ్రాన్ సూచించారు. బాన్సువాడ మండలం లోని కొయ్యగుట్ట,తాడ్కోల్ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వైద్యులు ఇమ్రాన్ మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లలు తరచూ అనారోగ్యానికి గురవుతార న్నారు. నులిపురుగులను నిర్మూలించినట్లయితే పిల్లల ఆరోగ్యం మెరుగుపడు తుందన్నారు. విద్యార్థులు ఆరోగ్యం బాగున్నప్పుడు విద్యలో రాణించడానికి, భవిష్యత్తులో ఉత్పాదకతతో కూడిన జివితాన్ని గడపడానికి సహాయపడు తుందన్నారు. పిల్లలమరుగుదొడ్లువినియోగించడం,గోళ్ల కత్తిరించుకోవ డం,భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత చేతులు సబ్బుతో కడుకోవ డం వంటివి జీవన చర్యల్లో భాగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీబాయి, హెల్త్ సూపర్వైజర్ పాపా ,ఎం ఎమ్ ఎల్ హెచ్ పీ తిరుమలేష్, హెల్త్ అసిస్టెంట్ కల్పన, దుర్గామణి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# లింగమయ్య ఆలయానికి నూతన వైభవం

## - పుట్టిన నేలపై మమకారంతో ఆలయపునర్నిర్మాణం - సామాజిక సేవలో ముమ్మలనేని రాజశేఖర్

**సూర్య బాన్సువాడ**

పచ్చని కొండల నడుమ,గాలి సవ్వడిలో మోగే ఘంటారావాలు,ఆధ్యాత్మికఆరాధనలోమునిగిపోయే భక్తుల కిలకిలారావం ఇదే లింగమయ్య గుట్ట. బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి మండలం, బస్వాపూర్ సమీపంలోని లింగమయ్య గుట్టపైగల లింగమయ్య ఆలయం ఇప్పుడు పునరుజ్జీవనాన్ని చూస్తోంది.గ్రామంపట్ల మమకారం ఆలయ పునర్నిర్మాణంకి వేదిక అయింది. హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ రంగం లో వెలుగులువిరిజిమ్ము తున్న ముమ్మలనేని రాజశేఖర్ కోట్లాది రూపాయల సొంత నిధులతో లింగమయ్యఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బాన్సువాడ నియోజకవర్గం కోటగిరిమండలం





బస్వాపూర్ గ్రామానికి చెందిన ముమ్మలనేని రాజశేఖర్ రియల్ ఎస్టేట్ రంగంలో అడుగు పెట్టి ఉదయగ్రూప్ ద్వారా విజయపథం లో పయనించినా,ఆయన హృదయం మాత్రం తన పుట్టిన నేలపైనే ఉంది. లింగమయ్య ఆల యాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దడానికి కంకణంకట్టుకున్నారు.ఆలయ పునర్నిర్మాణం విభిన్నంగా చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ లోనినరసరావుపేటలో ఆలయ శిల్పాలు,రాతి స్తంభాలు చెక్కించారు. ప్రత్యేకత ఏమిటంటే ముస్లింశిల్పులసహకారంతో శిల్పాలు రూపుదిద్దుకున్నాయి.విద్యకు వెన్నుదన్నుగా..రాజశేఖర్ విద్యకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.బాన్సువాడ నియోజక వర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో కుర్చీలు,బెంచీలు, బ్లాక్‌బోర్డులు,వాటర్ ప్లాంట్లుఏర్పాటు చేశారు.పాఠశాలలలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి విద్యార్థులకుస్కాలర్‌షిప్‌లుఅందిస్తున్నారు.ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్తున్న విద్యార్థులకు ఆర్థికసహాయం అందించడం రాజశేఖర్ సేవా యాత్రలో శాశ్వత ముద్ర వేసింది. ఆపద సమయాల్లో అండగా...కరోనా మహమ్మారి సమయంలో పేదవారికి, పారిశుద్ధ్య సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, స్లమ్ ప్రాంతాలప్రజలకు నిత్యావసరాలుఅందజేయడం,ప్రకృతివిపత్తులసమయంలోప్రభుత్వాలకు విరాళాలు అందించడం ఇవి అన్నీ ఆయన సహాయస్ఫూర్తి ఎంత లోతైనదో తెలియచేస్తున్నాయి.వేలాదిమంది ఆయన దాతృత్వాన్ని కళ్లారా చూస్తున్నారు .

ఆధ్యాత్మిక పునరుజ్జీవన దిశగా...

లింగమయ్య గుట్ట పునర్నిర్మాణం కేవలం రాళ్లతో కట్టిన నిర్మాణం కాదు,అది భక్తుల మనసుల్లో వెలిగేదీపం.రాజశేఖర్అంకితభావం, గ్రామాభివృద్ధి పట్ల ఉన్న తపన, ఆధ్యాత్మికత పట్ల భక్తి కలగలిపి ఒకస్ఫూర్తిదాయక చరిత్ర

# పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలి వెజిటబుల్, ప్రొవిజన్స్ సప్లై అసోసియేషన్ సభ్యుల డిమాండ్......

## - జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని ఆయా గురుకుల పాఠశాలల్లో వెజిటేబుల్స్ ప్రొవిజన్స్ సప్లై అసోసియేషన్ ఆఫ్ కామారెడ్డి వారి ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. నూతన టెండర్ విధానం వద్దు, పాత టెండర్ విధానం ని అమలు చేయాలి అనే డిమాండ్తో జిల్లా కలెక్టర్ ను కలిసితమ గోడు ను వెళ్ళబోసుకున్నారు. అనంతరం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జిల్లా వ్యాప్తంగా గురుకుల పాఠశాలలకు కూరగాయలు పండ్లు ఆహార పదార్థాల ముడి సరుకులు అందజేసే కాంట్రాక్టర్లు గురుకుల పాఠశాలలో పాత టెండర్ విధానాన్ని అమలు పరచాలని లేనియెడల 13వ తారీకు నుండి పాఠశాలలకు అందజేయాల్సిన ముడి సరుకులు నిలిపివేస్తామని వినతి పత్రం అందజేశారు. గత నాలుగు నెలల నుండి వారికి ఎటువంటి బిల్లులు రావడం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని కొత్త టెండర్ విధానంలో చాలా కఠిన నియమ నిబంధనలు చాలా ఉన్నాయని వాటిని అనుకరించే ఆర్థిక స్తోమత వారికి లేదని పాత టెండర్ విధానాన్ని అవలంబించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి మూడుసార్లు సప్లై చేయాల్సిందిగా వచ్చిన జీవోను ఉపసం హరించుకోవాలని లేని నెల ఈనెల 13 నుండి గురుకుల పాఠశాలలకు కూరగాయలు ముడి సరుకులతో పాటు పాలు పండ్లు నిలిపివేసి నిరసన తెలియజేస్తామన్నారు. గత 4 నెలల నుండి తమకు రావాల్సిన బకాయిలు రావడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డితో పాటు నవీన్ శ్రీనివాస్ హిభాదుల్లా, రమేష్, కుమారస్వామి, బాలకిషన్, వినోద్, మటన్ కిషన్,అమీన్ ఇమాన్యుల్, సాయిలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని కేజీబీవీ గర్ల్స్ హాస్టల్‌లో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరీష్, సూపర్వైజర్ మంజూర్, గంగామణి పాల్గొన్నారు. విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి, నట్టల వల్ల కలిగే రక్తహీనతను నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడీ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో మొత్తం 4,669 మంది విద్యార్థులకు మాత్రలు వేశారు. కార్యక్రమంలో ఆశా, ప్రిన్సిపల్ శ్రీవాణి పాల్గొన్నారు

# రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

## -వ్యవసాయ అధికారి అనిల్ కుమార్

**సూర్య,లింగంపేట్**



రైతు బీమా పథకానికి సోమవారం నుండి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరణ చేపట్టినట్లు వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ తెలిపారు.మే 5,2025 లోపు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మండలంలోని వివిధ రైతు వేదికల నందు రైతుల నుండి రైతు బీమా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు.18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులన్నారు. ఈ పద కింద దరఖాస్తు చేసుకోవడానికి రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డుతో కూడిన దరఖాస్తు ఫారం సమర్పించాలని అన్నారు. లింగంపే ట్ మండలంలో కొత్తగా 822 మంది రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ అయ్యాయని అర్హులైన రైతులం దరూ వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఇప్పటికీ పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతు బీమా ఎల్ఐసిఐడి కలిగి ఉన్న రైతులకు తమ వివరాలు ఏమైనా సవరణలు చేసుకోవాలంటే ఈనెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.సోమవారం వివిధ రైతు వేదికల వద్ద బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకున్న వివరాలు భవానిపేటలో 35 మంది రైతులు, పరుమల్లలో 31,లింగంపేట్ లో 64, నల్లమడుగు లో 18,పోల్కంపేట్ గ్రామంలో 42 మంది రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు


**సూర్య కామారెడ్డి**



సోమవారం ఉదయం విద్యానగర్ కాలనీ కామారెడ్డి సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కు ఆటల పోటీలు జిల్లా అధ్యక్షులు పున్న రాజేశ్వర్ ప్రారంభించారు.మనోవికాసానికి ,ఉల్లాసానికి ఆటలు పాటలు ప్రతి మనిషికి ముఖ్యమని రాజేశ్వర్ తెలియజేశారు.క్యారం డబుల్స్ సింగిల్స్ , షటిల్స్ డబుల్ సింగిల్స్, రమ్మీ కబ్, చెస్ , యోగ అవుట్డోర్ ఇండోర్, వాకింగ్ మరియు పాటలు పోటీలు ఆడించబడును.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రాజన్న, కోశాధికారి జైహింద్ గౌడ్, సంయుక్త కార్యదర్శి ఎం మోహన్ రెడ్డి ,ప్రచార కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, ఆటలాడే సీనియర్ సిటిజన్స్ అందరూ హాజరైనారు.ఆటల పాటల పోటీల్లో గెలుపొందిన వారికి స్వాతంత్ర దినోత్సవం నాడు బహుమతు లు అందిస్తారని వారు తెలిపారు.

# విద్యార్థులకు డెస్క్ టేబుల్ లు అందజేత

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు డెస్క్ టేబుల్ లను అందించినట్లు ప్రధానోపాధ్యాయులు ఆనంద్ తెలిపారు. సోమవారం పాఠశాలకు వసంత గ్రూప్ పరిశ్రమల వ్యవస్థాపకులు ఏనుగు దయానంద రెడ్డి విద్యార్థులకు ఉచితంగా 20 డెస్క్ టేబుల్ లను అందజేశారు. గతంలో 15 డెస్క్ టేబుల్ న అందించారని, విద్యార్థుల మరియు పాఠశాల అభివృద్ధికి ఉదార స్వభావంతో అందిస్తున్నందుకు ఆయనకు పాఠశాల తరఫున కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రవీణ్, సిరాజుదీన్, అనిల్, ఖాజా, అపర్ణ, లావణ్య లక్ష్మీ,సుధ రాణి, ప్రతాప్, ఉమేష్.మాణిక్యం PD సాయిబాబా,పాల్గొన్నారు.

# కాశీ విశ్వనాథునికి మహా రుద్రాభిషేకం

**సూర్య ఇందూర్**



ఇందూర్ అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో, మార్వాడి గల్లీలోని తన నివాసంలో శ్రావణ మాస పర్వదినాన్ని పురస్కరించుకొని కాశీ విశ్వనాథునికి భక్తిశ్రద్ధలతో మహా రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ పుణ్య కార్యక్రమంలో పది మంది ప్రముఖ వేద పండితులు పాల్గొని, శాస్త్రోక్తంగా మహాదేవునికి గంగాజలంతో, పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు " ఇందూర్ జిల్లా ప్రజల ప్రజల సంక్షేమం, ఆరోగ్యం, అభివృద్ధి మరియు లోక కళ్యాణం కోసం ఈ రుద్రాభిషేకాన్ని గత 50 ఏళ్లనుండి నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఆధ్యాత్మిక దైవ కార్యక్రమాలు నిర్వహించడం వలన మన సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించడంతో పాటు మనశాంతి, దృఢ సంకల్పం కలుగుతుందన్నారు.మహాదేవుని ఆశీస్సులతో సమాజం శాంతిగా, సుసంపన్నంగా ఉండాలి. ప్రజలకు మంచి జరగాలని మనసారా కోరుకున్నట్లు" తెలిపారు.వేద ఘోషల నడుమ ఎంతో ఆధ్యాత్మికతతో సాగిన ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇసుక టిప్పర్,డోజర్ల పట్టివేత

**సూర్య బోధన్ రూరల్**



బోధన్ మండలం హున్సా గ్రామ శివారులో ఆదివారం రాత్రి ఇసుక టిప్పర్ తో పాటు, డోజర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తయారయించి కేసు నమోదు చేసినట్టు బోధన్ రూరల్ ఎస్సై మచ్చందర్ రెడ్డి తెలిపారు. అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# నిజాంసాగర్ లోకి 6284 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 6284 క్యూసెక్కుల వరద నీరు ఇన్ ఫ్లో గ వచ్చి చేరుతున్నట్లు ప్రాజెక్టు ఏఈఈ అక్షయ్ సోమవారం సాయంత్రం తెలిపారు. ప్రాజెక్టు ఎగువ భాగంలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో వస్తున్నట్లు ఆయన తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం సామర్థ్యం 1405 అడుగులకు గాను 1392.40 అడుగుల నీరు నిల్వ ఉందని, 17.80 టీఎంసీలకు గాను 5.20 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిల్వ ఉందన్నారు.



# ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలి

## - ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని పంపించవద్దని, ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో జిల్లా అధికారుల హాజరును పరిశీలించేందుకు అటెండెన్స్ తీసుకోవాలని సూచించారు. సోమవారం ఐ.డీ.ఓ.సీలో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్



ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 83 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. అయితే ప్రజావాణికి పలు శాఖల జిల్లా అధికారులు గైర్హాజర్ అయ్యారు. మరికొంత మంది తమ కింది స్థాయి అధికారులను పంపించారు. దీనిని గమనించిన కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఎంతో కీలకంగా భావించే ప్రజావాణికి జిల్లా అధికారులు గైర్హాజరు కావడం సమంజసం కాదన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ప్రజావాణిలో తప్పక ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరికైనా అత్యవసరమైన పని ఉంటే, ముందుగానే తమ దృష్టికి తేవాలని సూచించారు. తమ అనుమతి లేకుండా ప్రజావాణికి గైర్హాజర్ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ రావు, మెప్మా పీ.డీ రాజేందర్, బోధన్ ఏ.సీ.పీ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సుభాష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజి జడ్పిటిసి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మానవతా మూర్తి విద్యా ప్రదాత బివిపేట మండలం జనగామ గ్రామానికి చెందిన తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి గారి 56 వ జన్మదిన వేడుకలు సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన నివాసం లో ఆదివారం నాగిరెడ్డిపేట్ మండల మాజి జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. సుభాష్ రెడ్డి తన సొంత డబ్బులు ఆరు కోట్ల రూపాయల వ్యయంతో అధునాత హంగులతో పాఠశాల భవనాన్ని నిర్మించి విద్యార్థులకు అంకితం చేశారన్నారు.యావత్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఇలాంటి వ్యక్తి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులు ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీల ను స్వీకరించారు. సోమ వారం రోజు ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 63 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కలెక్టరేట్ ఏవో మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీఓ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామంలో ఉన్నత పాఠశాల లోని సోమవారం ఎంపిఓ సాయిలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని దగ్గరుండి పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. తదానంతరం మధ్యాహ్న భోజనం పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## బోర్గాం(పీ)లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**సూర్య ఇందూర్:**



మోపాల్ మండలం బోర్గాం(పీ) గ్రామంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఆయుష్మాన్ భారత్ – హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ (పల్లె దవాఖాన), శాఖా గ్రంథాలయం, సొసైటీ ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ హెల్త్ సెంటర్ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీస్తూ, రికార్డులను తనిఖీ చేశారు. ఇమ్యునైజేషన్, ఏ.ఎన్.సీ చెకప్ లు, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్, ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర సేవలను ప్రజలు సదివినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టే ఆరోగ్య శిబిరాలు, ఇతర వైద్య సేవా కార్యక్రమాల గురించి ముందస్తుగానే ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించా లని సూచించారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వంటివి ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరికైనా సీజనల్ వ్యాధులు సోకితే తగిన చికిత్సలు అందిస్తూ, ఇతరులకు సోకకుండా పరిసర ప్రాంతాలను ఫాగింగ్ జరిపించాలని అన్నారు. కాగా, హెల్త్ సెంటర్ కు నూతన భవనం మంజూరైనందున, త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కలెక్టర్ హెల్త్ సెంటర్ పక్కనే నిర్వహిస్తున్న శాఖా గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. తాత్కాలిక భవనంలో ఇరుకిరుకు గదులలో లైబ్రరీ కొనసాగుతుండడాన్ని గమనించి, సమీపంలోనే మరో భవనంలో దీనిని మార్చాలని, పాఠకులకు అనువుగా ఉండేలా చూడాలని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డిని ఆదేశించారు. లైబ్రరీలో సమయ పాలన విధిగా పాటించాలని, అన్ని రకాల పత్రికలు, పుస్తకాలు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించి, ఎరువుల స్టాక్ పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటి వరకు ఎలాంటి కొరత ఏర్పడలేదని సొసైటీ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా, ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును అందరికీ కనిపించేలా ఎరువుల విక్రయ కేంద్రాల బయట ప్రదర్శించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

## ఆల్బండజోల్ మాత్రల పంపిణీ

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం రోజు మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్బండజోల్ మాత్రలను ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చందా రవి వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1నుంచి 19 సంవత్సరంలోపు మధ్య గల విద్యార్థులకు నులి పురుగుల నివారణకై ఇట్టి మాత్రలను వేయడం జరుగుతుందన్నారు. తద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదుగుతారని,ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారన్నారు. కార్యక్రమంలో కిసాన్ ఖేత్ అధ్యక్షుడు బద్దం సాగర్, రాజ్ వెంకట్, కిషోర్, లక్ష్మణ్, రాజారెడ్డి, ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల మాత్రలను విద్యార్థులకు పంపిణీ


**సూర్య బాల్కొండ**




ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగుల నిర్మూలన కార్యక్ర మం ప్రభుత్వ ప్రైవేటు, రెసిడెన్షి యల్ , జూనియర్ కళాశాలలో నిర్వహించామని తహసిల్దార్ శ్రీధర్ పేర్కొన్నారు. జాతీయ నులి పురు గుల నివారణ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ లో స్థానిక మెడికల్ అధికారి స్రవంతి మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తో ఉన్నత పాఠశా లలో డల్బెండ జోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థి నులకు మాత్రలు వేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోని 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు మాత్రలను వేశామని, మండలంలో అందని వారికి ఈ నెల 18 న మాప్ అప్ రౌండ్ ద్వారా అందిస్తామని తెలిపారు. నులిపురుగులు ఉంటే పిల్లల్లో పోషకహార లోపం, రక్తహీనత ఉంటుందని, ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని సూచించారు. ఆరోగ్య విస్తరణ అధికారి వేణు ,ఏ ఎన్ ఎమ్ సుజాత, ఆశ లావణ్య, పాఠశాల నోడల్ అధికారి శంకర్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ జన్మదిన వేడుకలు..

**సూర్య ఇందూర్:**




నిజామాబాద్ టిఎన్జీవో జిల్లా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అధ్యక్షతన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. సమావేశంలో భాగంగా... టీఎన్జీవో బాధ్యులు,అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు శ్రేయోభిలాషులు అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనంతరం టీఎన్జీవో జిల్లా సంఘం ఆధ్వర్యంలో సుమన్ ని శాలువ, గజమాలతో ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసిన అనంతరం టీఎన్జీవో నిజాంబాద్ జిల్లా పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనంతరం టీఎన్జీవో అన్ని యూనిట్ శాఖల పక్షాన, వివిధ శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం,రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు,చిట్టి నారాయణ రెడ్డి,దినేష్ బాబు,అన్ని యూనిట్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు,జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా ఉద్యోగ సోదరీమణులు,అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు,ఉద్యోగులు, మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## అర్హత గల సభ్యులను స్వయం సహాయక సంఘాలల్లో ఏర్పాటుచేయాలి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**




రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశం తో కోటి మంది మహిళను కోటీశ్వార్లను చేయాలనే సంకల్పంతో..మహిళా సంఘంలో సభ్యులను ఈ నేల చివరి వరకు సంఘాలను ఏర్పాటు చేయాలనీ ZP ట్రైనింగ్ సమావేశం మందిరం లో జిల్లాలోని అన్ని మండల APMs,CCs,MS OBs. DRDO sir ఆదేశాలు ఇవ్వటం జరిగింది. 1)సంఘం లో లేని అర్హత గల సభ్యులను స్వయం సహాయక సంఘాలల్లో ఏర్పాటుచేయాలని.తెలపటం జరిగింది. 2)పెద్దల(వృద్ధుల )సంఘాలు, ఏర్పాటు వయసు60 సం.. పైన వారు. 3)విభిన్న ప్రతిభవంతుల సంఘాలు(PWD) ఏర్పాటు మరియు4) కిశోర బాలిక సంఘాలAge(15–18) ఏర్పాటుచేయాలనీ Addl DRDO sir సిబ్బంది కి తెలియచేయటం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా DRDO సాయగౌడ్ మరియు addl DRDO మధుసుధను DPMs అన్ని మండలాల APMs, CCs MS OBs పాల్గొనటం జరిగింది..